## సూర్యాపేట కోర్టులో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సూర్యాపేటలో బతుకమ్మ ఆడుతున్న న్యాయమూర్తులు

సూర్యాపేట లీగల్, అక్టోబర్ 8 : సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సూర్యాపేట బార్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది బతుకమ్మ ఆడిపాడారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియన్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కె.సురేశ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సుదర్శన్‌రెడ్డి, డి.మల్లయ్య, పిపికాకి రాంరెడ్డి, న్యాయవాదులు, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

**నడిగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో..**

నడిగూడెం, అక్టోబరు 8 : మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ విద్యాసాగర్, డాక్టర్ ఫణీశ్వర్, భరత్‌రెడ్డి, ఎం. విజయ, జి.విజయ, బుజ్జి, సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

## ఎర్రవరం లక్ష్మీనరసింహ స్వామికి పాల్వాయి రజని పూజలు

ఎర్రవరం ఆలయంలో పాల్వాయి రజని

కోదాడ రూరల్, అక్టోబర్7 : మండలంలోని ఎర్రవరం దుళ్లగుట్టలో గల బాల ఉగ్ర లక్ష్మీనరసింహ స్వామిని మంగళవారం రాష్ట్ర పబ్లిక్ కమిషన్ సభ్యురాలు పాల్వాయి రజని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామి అనుగ్రహంతో తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలన్నారు.

## చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు శిక్ష

సూర్యాపేట లీగల్, అక్టోబర్ 8 : చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు శిక్షతోపాటు జరిమానా విధించారు. తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన పట్టేటి రామయ్యపై నేర నిరూపణ కావడంతో మంగళవారం సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి రూ.2లక్షల నష్ట పరిహారంతోపాటు 6నెలల జైలు శిక్ష విధించారు. తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన కసనబోయిన లింగయ్య వద్ద తన కుటుంబ అవసరాల నిమిత్తం పట్టేటి రామయ్య 2011లో రూ. 2లక్షలు అప్పుగా తీసుకొని అంతే మొత్తానికి ప్రామిసరీ నోట్ రాసిచ్చాడు. తిరిగి అప్పు చెల్లించాలని అడుగగా చెక్కు రాసి ఇచ్చాడు. వసూలు నిమిత్తం బ్యాంకులో చెక్కును వేయగా బ్యాంకులో డబ్బులు నిల్వలు లేని కారణంగా చెక్కు చెల్లలేదు. బాధితుడు నోటీసు పంపగా డబ్బులు చెల్లించలేదు. బాధితుడు తుంగతుర్తి కోర్టును ఆశ్రయించాడు. కేసును విచారించిన న్యాయస్థానం ముద్దాయిని దోషిగా నిర్ధారిస్తూ తీర్పు చెప్పింది. తీర్పును సవాల్ చేస్తూ జిల్లా న్యాయస్థానంలో అప్పీల్ చేశాడు. కేసును విచారించిన న్యాయస్థానం కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొద్దిగా మార్పు చేస్తూ రూ.2లక్షలు నష్ట పరిహారంగా బాధితునికి చెల్లించాలని చెప్పడంతోపాటు 6నెలల జైలు శిక్షను విధించింది.

## పశు వైద్య శిబిరం

పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు

కోదాడ రూరల్, అక్టోబర్ 8 : దాతల సహకారంతో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మండల పరిధి కాపుగల్లు గ్రామ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. పశువుల లింగ నిర్ధారణ వీర్యం మార్కెట్‌లో రూ.670 కాగా ప్రభుత్వం రూ.250 అందిస్తుందని.. కృత్రిమ గర్భధారణతో 90 శాతం ఆడ దూడలు పుడతాయని తెలిపారు. మగ దూడ పుడితే రూ.500 తిరిగి ఇస్తామని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలతో కలిసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ తొండపు సతీశ్, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, బాలెబోయిన రాజు, ప్రాంతీయ పశువైద్యాధికారి పి.పెంటయ్య, దుగ్గి శేషు, ఎంఎం ఖాన్, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో వ్యక్తిపై ఓ వర్గం దాడి

- అరగంటపాటు బీభత్సం.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఓ వ్యక్తిపై దాడికి పాల్పడుతున్న ఓ వర్గం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 8 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్‌లో ఓ అరగంట పాటు ఏమి జరుగుతుందో అర్థం కాకుండా పది మంది కలిసి ఓ వ్యక్తిని బట్టలూడదీసి కొడుతూ బీభత్సం సృష్టించారు. కారులో ఎక్కించుకొని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి కుమ్ములాటకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లడంతో పరిస్థితి చక్కబడింది. పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ఓ వ్యక్తి గతంలో తనకు పరిచయం ఉన్న ఒక మహిళతో కొత్తబస్టాండ్‌లో అసభ్యకరంగా ప్రవర్తించడంతో మహిళ బంధువులు అతన్ని కొట్టినట్లు సమాచారం. మహిళ చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తితో పాటు భౌతిక దాడికి పాల్పడ్డ వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331785-All

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202. NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | పోటుపల్లి: 9182777638

## ఉపాధి పనులపై గ్రామ సభ ఆమోదం తీసుకోవాలి

- డీఆర్‌డీఓ అప్పారావు


ఉపాధి హామీ పనుల వివరాలను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ అప్పారావు

పెన్‌పహాడ్, అక్టోబర్ 8 : మండల ఉపాధి హామీ కార్యాలయాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అప్పారావు మంగళవారం పరిశీలించారు. మండలంలో 2021 నుంచి 2024 ఆర్థిక సంవత్సరం వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులను కంప్లీట్ మోడల్‌లోకి తీసుకురావాలన్నారు. ఈ క్రమంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేయాలని తెలిపారు. మండలంలో చేపడుతున్న ప్రణాళిక ప్రక్రియలో వర్కర్లను గుర్తించి గ్రామ సభ ఆమోదం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏపీఓ రవి, ఈసీ మహేశ్, ఏపీఎం అజయ్ నాయక్, టీఏలు ఏకస్వామి, బుచ్చన్న, రామ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అనూష పాల్గొన్నారు.

## 'ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి'

తాసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

నేరేడుచర్ల, అక్టోబర్ 8 : పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ప్రతి పౌరుడు ఖండించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ్ల ధనుంజయనాయుడు అన్నారు. పార్టీ నాయకులతో కలిసి మంగళవారం తాసీల్దార్ సురిగి సైదులుకు వినతిపత్రం అందించారు. అమెరికా యుద్ధోన్మాదానికి మోదీ ప్రభుత్వం మద్దతు తెలుపడాన్ని ఆయన ఖండించారు. ప్రపంచ శాంతిని కాపాడాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరకు శ్రీనివాస్‌కు ఆహ్వానం

కవి, గాయకుడు కర్ల శ్రీనివాస్

మఠంపల్లి, అక్టోబర్ 8 : మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, గాయకుడు కర్ల శ్రీనివాస్‌కు ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరకు ఆహ్వానం అందినట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్న శ్రీశ్రీ కళావేదికకు ఈ నెల 19, 20న ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించబోయే ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరకు అవకాశం లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి : ఎంపీడీఓ

ముత్యాలమ్మ బజార్‌లో హెల్త్ క్యాంపును సందర్శించిన ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి

చింతలపాలెం, అక్టోబర్ 8 : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ భూపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ సెంటర్ వద్ద మంగళవారం మూడో రోజు నిర్వహించిన హెల్త్ క్యాంపును ఎంపీడీవో సందర్శించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. డయేరియా ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించామని, ప్రజలు వేడి పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సచిన్, సీహెచ్ఓ వినోద్, ఏఎన్ఎం నాగకళ్యాణి, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రాములు, సైదులు, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు గోవిందమ్మ, సుజాత, సింధూజ, వరలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్రప్రభుత్వం
- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

మోతె, అక్టోబరు 8 : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, పేదలను విస్మరిస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి విమర్శించారు. మోతె మండల కమిటీ సభ్యులు కొండా రాములు, బానోతు లచ్చిరాం, షేక్ జహీనాబీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సీపీఎం మోతె మండల 8వ మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు, బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీలపై రోజు రోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నదని అన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, ఉద్యోగ నియామకాలను పూర్తిచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పూర్తి చేయలేదని మండిపడ్డారు. రైతులందరికీ రూ. రెండు లక్షల రుణమాఫీ మాటలకే పరిమితమైందన్నారు. ఇప్పటివరకు 40శాతం మందికే రుణమాఫీ అయ్యిందని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకురాలు కొండ రాములు, మండల కార్యదర్శి మొలుకూరి గోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కిన్నెరపోతయ్య, నాగం మల్లయ్య, చర్లపల్లి మల్లయ్య, సోమగాని మల్లయ్య, కొండ భాస్కర్, బూడిద లింగయ్య, పిడమర్తి అశోక్, జంపాల స్వరాజ్యం, రెడ్డిమల్ల ఇందిర, ఎర్రబోయిన మల్సూర్, దోసపాటి శ్రీనివాస్, కోడి లింగయ్య, గడ్డం మల్లయ్య పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కొత్తతండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ గోపాల్

పాలకవీడు, అక్టోబర్ 8 : మండలంలోని కొత్తతండా గ్రామంలో రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మాజీ ఎంపీపీ గోపాల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5 లక్షలతో రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, జ్యోతి, బాలసైదా పాల్గొన్నారు.

## గామ్ర పంచాయతీకి వీధిలైట్ల అందజేత

గ్రామ కార్యదర్శికి అందిస్తున్న వీధిలైట్లు

తుంగతుర్తి, అక్టోబర్ 8 : మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి రవి, రేగటి వెంకటేశ్ గ్రామానికి 40 వీధి లైట్లను అందించారు. గ్రామ కార్యదర్శికి మంగళవారం మాజీ సర్పంచ్ జయచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. గ్రామానికి వీధిలైట్లు అందించినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆకారపు ఎల్లయ్య, గడ్డం శివ, పోడేటి యాదగిరి, ఆకారపు ముత్తిలింగం, మాజీ సర్పంచ్ ఆకారపు సైదులు, కొల్లూరి నర్సయ్య, రేగటి నర్సయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 8 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 10, 11, 12 తేదీల్లో సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10న దుర్గాష్టమి, 11న మహార్నవమి, 12న విజయ దశమి సందర్భంగా మూడు రోజులు మార్కెట్ యార్డు, కార్యాలయానికి సెలవు ఉంటుదని పేర్కొన్నారు. 13న ఆదివారం సెలవు కాగా 14న సోమవారం తిరిగి మార్కెట్‌లో క్రయ విక్రయాలు జరుగుతాయని, వ్యాపారులు, రైతులు గమనించి సహకరించాల్సిందిగా తెలిపారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

పెన్‌పహాడ్, అక్టోబర్ 8 : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం మండల పరిధిలోని నూర్జహాన్‌పేట గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. చివ్వెంల మండలంలోని రామకోటితండాకు చెందిన ధారావత్ లింగ, అతని బావమరిది బానోతు శ్రీను కలిసి నాలుగున్నర క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని జనం తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని నూకలుగా చేసి మిల్లులో అమ్ముడానికి ఆటోలో తీసుకెళ్తుండగా పోలీసుల తనిఖీలో దొరికారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఈ తనిఖీలో సిబ్బంది లింగరాజు, మచ్చ ప్రవీణ్ ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

యడ్ల సైదులు (ఫైల్)

నేరేడుచర్ల, అక్టోబర్ 8 : నేరేడుచర్ల పట్టణానికి చెందిన యడ్ల సైదులు(44) ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ మంగళవారం తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని చింతబండలో నివాసం ఉంటున్న యడ్ల సైదులు కుటుంబ ఖర్చుల విషయంలో భార్య జానమ్మతో ఈ నెల 2న వివాదం జరుగగా ఆమె తన అన్న ఇంటికి వెళ్లిపోయింది. భార్య విడిచి వెళ్లడం, ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కుంగిపోయిన సైదులు సోమవారం చీరతో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. కుమారుడు ప్రవీణ్ గమనించి తండ్రిని కిందికి దించి స్థానికుల సహకారంతో 108 వాహనంలో మిర్యాలగూడెం తరలించారు. కాగా అప్పటికే సైదులు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ఇన్‌చార్జిగా గోపి యాదవ్

కుర్ర గోపియాదవ్

గరిడేపల్లి, అక్టోబర్ 8 : భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా మండలంలోని వెంకట్రాపురం గ్రామానికి చెందిన కుర్ర గోపియాదవ్ నియమితులైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేశ్ తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## కాసరబాదలో ఇసుక డంపులు సీజ్

ఇసుక డంపులను సీజ్ చేసిన రెవెన్యూ, పోలీస్ అధికారులు

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 8 : అక్రమంగా తరలించి నిల్వ చేసిన ఇసుక డంపులను మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో మంగళవారం సీజ్ చేశారు. రూరల్ ఎస్ఐ బాలునాయక్ వివరాల ప్రకారం కాసరబాద గ్రామంలో కారింగుల సతీశ్, రాచకొండ భిక్షం, పొలగాని వీరయ్య, పుల్లల వెంకన్న అక్రమంగా తరలించి నిల్వ చేసిన ఇసుక డంపులను రెవెన్యూ, పోలీసు అధికారులు సీజ్ చేసినట్లు తెలిపారు.

## పాఠశాల ఫర్నిచర్ కోసం ఆర్థిక సాయం

మద్దిరాల, అక్టోబర్ 8 : మండలంలోని గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ ఫర్నిచర్ కోసం విశ్రాంత జిల్లా వ్యవసాయ అధికారి మడ్డి చంద్రయ్య రూ. 10 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా తన కుమారుడు మడ్డి రూపేశ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా సాయం చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షరీఫ్ ఉన్నిసా దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ నీతయ్య

మాట్లాడుతున్న తాటికొండ నీతయ్య, నాయకులు

తుంగతుర్తి, అక్టోబర్ 8 : నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ శిలా ఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడే తాటికొండ నీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజలకు పాలన అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే స్థానికంగా ఉండకపోగా గత ఎమ్మెల్యే కిశోర్ కుమార్ ప్రారంభోత్సవం చేసిన శిలాఫలకాన్ని దుండగులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని తెలిపారు. ఇలాంటి అరాచాకాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులను కఠినంగా శిక్షించాలని, మళ్లీ యథావిధిగా నూతన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తొండ తిరుమలగిరిలో ఏర్పాటును ఉపసంహరించుకొని నియోజకవర్గ కేంద్రానికి కేంద్ర బిందువైన తుంగతుర్తిలో ఏర్పాటు చేస్తే ఆరు మండలాల నిరుపేదల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలుగౌడ్, మట్టపల్లి వెంకట్, గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం స్థల పరిశీలన

ఎమ్మెల్యే మండుల సామేల్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తిరుమలగిరి, అక్టోబర్ 8 : మండల పరిధిలోని తొండ గ్రామంలో రైతు వేదిక వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు మంగళవారం ఎమ్మెల్యే మండుల సామేల్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు 20 ఎకరాల్లో రూ.200 కోట్లతో స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిఫ్ట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని నిరసన

మేళ్లచెర్వు తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం ఇస్తున్న రైతులు

మేళ్లచెర్వు/చింతలపాలెం, అక్టోబర్ 8 : పాత వెల్లటూరు నుంచి ముక్త్యాల మేజర్‌కు కృష్ణానది నుంచి వేస్తున్న లిఫ్ట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఉమ్మడి మేళ్లచెర్వు మండలానికి చెందిన పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం మేళ్లచెర్వు, చింతలపాలెం తాసీల్దార్లు జ్యోతి, సురేందర్‌రెడ్డికి వేర్వేరుగా వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికే ఉన్న లిఫ్టు సరిపోతుందని, కొత్త దాని అవసరం లేదని తెలిపారు. లిఫ్ట్ ద్వారా నీరందించేందుకు గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన పథకాన్ని అప్పట్లోనే తీవ్రంగా వ్యతిరేకించామని, ఈ సమస్య సమసిపోయిందనుకుంటున్న తరుణంలో సర్వేను ప్రారంభించడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ఈ పథకం కింద ఉన్న రైతులందరూ భూములను కోల్పోతున్నారని, ప్రభుత్వం నష్టపోయే రైతులను ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యర్రం లక్ష్మారెడ్డి, గజ్జెల కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి, వెంకటాచారి, బాలనర్సింహ, మౌలాలి, సత్యనారాయణ ఉన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కు పరామర్శ


నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ రూరల్, అక్టోబర్8 : రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కోదాడ మండల పరిధి గుడిబండ, పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లో మంత్రితోపాటు ఎమ్మెల్యే పద్మావతిని కలిసి పరామర్శించారు. పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి నివ